# మనం

## కృష్ణా / గుంటూరు
ఎన్‌టీఆర్ - బాపట్ల - పల్నాడు

మంగళవారం | 5 | మే | 2026 | పేజీలు: 10









బ్రిటన్లోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వేదికపై 'ఉమెన్ లీడర్ ఇన్ ప్రివెంటివ్ హెల్త్కేర్' అవార్డు అందుకుంటున్న లీలారాణి

8 లో



# వాస్తవికతను ప్రతిబింబించేలా...
# ప్రగతి నివేదికలు

-విజయవాడ, మనంబ్యూరో

పి.మీరాహుస్సేన్ ఖాన్

**జిల్లా, నియోజకవర్గాలకు సంబంధించి రూపొందించండి**

**స్వర్ణాంధ్ర 2047 దార్శనికత లక్ష్యాల పురోగతినీ పొందుపరచాలి**

**సీఎం పర్యటన సన్నద్ధతా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..**

10 లో

## 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించింది

భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రి

7 లో



## రానున్న ఐదు రోజులు ఎండల తీవ్రత



3 లో

41డిగ్రీల సెల్సియస్ నుండి 54డిగ్రీల సెల్సియస్ వరకు ఎండ వేడిమి

ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దు.

జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ

## ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

9 లో

సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలి

కలెక్టరేట్ పీజీఆర్ఎస్కు 98 అర్జీలు

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



## రోడ్డు ప్రమాద బాధితులకు లక్ష 50 వేల వరకు ఉచిత వైద్యం



- పట్టణ ఎస్ఐ. జి రాజు
- రోడ్డు ప్రమాద బాధితులకు నగదురహిత చికిత్స పై అవగాహన ర్యాలీ

జగ్గయ్యపేట మే 04 మనం న్యూస్ : జగ్గయ్యపేట పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్ ప్రమాద బాధితులకు క్యాష్లెస్ చికిత్స పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై జి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు రోడ్డు ప్రమాదాల సమయంలో అత్యవసర చికిత్సను ప్రభుత్వం ద్వారా 1.5 లక్షల వరకు ఉచితంగా నగదు రహిత చికిత్సపొందవచ్చని వివరించారు.

ప్రమాదం జరిగిన వెంటనే గోల్డెన్ అవర్‌లో చికిత్స అందితే ప్రాణాలను రక్షించవచ్చని తెలియజేశారు. ప్రమాద బాధితులకు మొదటి 7 రోజుల పాటు ఉచిత వైద్యం అందుతుంది 112 ఎమర్జెన్సీ సేవల ద్వారా వెంటనే సహాయం పొందవచ్చునని, ప్రభుత్వ గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో చికిత్స లభిస్తుందని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రాజముద్రతో కూడిన పట్టాదార్ పుస్తకాలతో భూ యజమానులకు న్యాయ పరిరక్షణ

- పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీరాం రాజ గోపాల్

జగ్గయ్యపేట మే 04 మనం న్యూస్: భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావు లేకుండా ఉండేలా రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.పెనుగంచిప్రోలు మండలం, గుమ్మడిదుర్రు గ్రామంలో అలానే జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధి లోని నందిగామ మండలం దాములూరు గ్రామంలో దాములూరు, కొనతమాత్మకూరు గ్రామాలకు సంబంధించి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అర్హులైన లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ: ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక, న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పుస్తకాల విషయంలో ప్రజల్లో గందరగోళం ఏర్పడిందని, భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిందని విమర్శించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ, భూ యజమానులకు న్యాయ పరిరక్షణ కల్పిస్తోందని తెలిపారు. రాజముద్ర ఉన్న పాసుపుస్తకాలు ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా నిలిచి, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేస్తాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎమ్మార్వో శాంతి లక్ష్మీ , పోలంపల్లి మునీరు ప్రాజెక్టు చైర్మన్ పొన్నం బాలాజీ, పొందూరి నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ విశ్వనాథం, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచేటి రాంబాబు మరియు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. దాములూరు లో జరిగిన కార్యక్రమంలో నందిగామ ఎమ్మార్వో సురేష్ నేతలు తోట నాగమల్లేశ్వరరావు సంగమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గింజపల్లి శ్రీనివాస్ రావు , చల్ల తులసిరావు , చెరుకూరి హైమారావు జవ్వాజి భాస్కరరావు, కొంకపాక వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రతాప్ హాస్పిటల్లో గ్రహణమొర్రికి ఉచితంగా శస్త్రచికిత్సలు

- 365 రోజులపాటు కొనసాగింపు, లోపంతో ఉన్నవారు సద్వినియోగం చేసుకోవాలని సూచన
- శస్త్రచికిత్సల్లో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో అనేక ఆరోగ్య సమస్యలు
- ప్రముఖ కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ ప్రతాప్ దుగ్గిరాల వెల్లడి

గాంధీనగర్, మే 4 మనం న్యూస్: గ్రహణమొర్రి అనేది పుట్టుకతో వచ్చే ఒక శారీరక లోపం. గ్రహణమొర్రితో పుట్టిన పిల్లలు నేటి కాలంలో చాలా మందిలో రకరకాల సమస్యలతో బాధపడుతుంటారు. కొంత మందికి సులువైన వైద్యం చేయించుకునే అవకాశం ఉండదు. ఈ నేపథ్యంలో గ్రహణమొర్రి లోపంతో ఉన్నవారికి తమ ఆసుప్రతిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయడంతో పాటు వసతి సౌకర్యం కూడా కల్పిస్తామని ఈ అవకాశాన్ని గ్రహణమొర్రి బాధితులు సద్వినియోగం చేసుకోవాలని ప్రతాప్ హాస్పిటల్ (ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జరీ ఇన్స్టిట్యూట్) అధినేత, ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ ప్రతాప్ దుగ్గిరాల తెలిపారు. ఈ విషయమై నగరంలోని మహానాడు రోడ్డులో ఉన్న ప్రతాప్ హాస్పిటల్లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ ప్రతాప్ దుగ్గిరాల మాట్లాడుతూ, గ్రహణమొర్రి శస్త్రచికిత్స ఎంత తొందరగా చేయించుకొంటే అంత మంచిదని చెప్పారు. ప్రతాప్ హాస్పిటల్ స్థాపించి 10ఏళ్ళు పూర్తైన సందర్భంగా ఎంతో వ్యయప్రయాసలతో పాటు వేలాది రూపాయలు ఖర్చుతో కూడిన గ్రహణమొర్రి చికిత్సలను ఇకపై తమ ఆసుపత్రిలో 365 రోజులపాటు ఉచితంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. గ్రహణమొర్రి లోపం ఉన్నవారికి పెదాలు చీలడం, నోటిలోని కొండనాలుక భాగంలో రెండుగా చీలిపోవడం(చీలిక అంగిలి) వంటివి జరుగుతాయన్నారు. ప్రతి వెయ్యి మందిలో గ్రహణమొర్రి లోపంతో ఒకరుంటారని, వంశపారపర్యంగా కూడా ఈ లోపం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ లోపంతో పుట్టినవారికి మూడు నెలల వయసు దాటాక పెదానికి, తొమ్మిది నెలలు వయసు దాటాక చీలిక అంగిలి(కొండ నాలుక)కి శస్త్రచికిత్స చేస్తామని పేర్కొన్నారు. గ్రహణమొర్రి లోపంతో ఉన్నవారు శస్త్రచికిత్స చేయించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో మాట్లాడే విధానంలోనూ, దంతాల మధ్యన తేడా వస్తుందని, వినికిడి సమస్య, చెవిలో చీము పట్టడం వంటి లక్షణాలు ఏర్పడతాయన్నారు. అఖిలభారత మహిళా సేవా సమాజ



సహకారంతో ఈ శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రహణమొర్రి బాధితులు దేశంలో ఎక్కడివారైనా సరే తమ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేస్తామని స్పష్టం చేశారు. ఒక శస్త్రచికిత్సకు సంబంధించి సుమారు రూ.75 వేలు ఖర్చుతో ప్రారంభమవుతుందని తెలిపారు. ఎటువంటి ఖర్చు లేకుండా బాధితులు నుంచి ఒక్క రూపాయి తీసుకోకుండా ఇకపై గ్రహణమొర్రి శస్త్రచికిత్సలు ఉచితంగా చేస్తామని డాక్టర్ ప్రతాప్ స్పష్టం చేశారు. తమ హాస్పిటల్ స్థాపించిన నాటి నుండి నేటి వరకు గ్రహణమొర్రికి సంబంధించి వేలాది శస్త్రచికిత్సలు నిర్వహించినట్లు చెప్పారు. గ్రహణమొర్రితో బాధపడుతూ శస్త్రచికిత్స అవసరం ఉన్నవారు ఇతర వివరాలకు తమ ఆసుపత్రి కోఆర్డినేటర్ను 8712022521 ఫోన్ నంబరులో సంప్రదించాలని కోరారు. విలేకరుల సమావేశంలో డాక్టర్ వడ్లముడి మురళీకృష్ణ, డాక్టర్ దుగ్గిరాల స్వాతి, డాక్టర్ శైలజ, డాక్టర్ పృద్వీని కొల్లి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పైప్ లైన్ల విషయంలో ఇంజనీర్లు అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలన్న నగర కమిషనర్




**గుంటూరు నగర పాలక సంస్థ మే 4 (మనం న్యూస్ ప్రతినిధి):** విధుల్లో నిర్లక్ష్యంపై ఒక ఈఈ, ఇద్దరు డిఈఈలు, ఇద్దరు ఏఈలు, ఇద్దరు ఎమినిటి కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు....కమిషనర్ మయూర్ అశోక్ గుంటూరు నగరంలో డ్రైన్ క్రాస్ త్రాగునీటి పైప్లైన్ల విషయంలో ఇంజినీరింగ్ అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ హెచ్చరించారు.సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో డ్రైన్ క్రాస్ పైప్లైన్ల షిఫ్టింగ్,పూడికతీత పనులు, చలివేంద్రాల నిర్వహణ, బిల్స్ నిధి పోర్టల్లో అప్లోడ్ తదితర అంశాలపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, బ్రాడీపేటలో డ్రైన్ క్రాస్ పైప్లైన్ల విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు సంబంధిత ఎమినిటీ కార్యదర్శి, ఏఈ,డీఈఈ, ఈఈ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఎస్ఈని ఆదేశించారు. త్రాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉన్న డ్రైన్ క్రాస్ పైప్లైన్లను వెంటనే షిఫ్ట్ చేయాలని గత రెండు నెలలుగా చెబుతున్నప్పటికీ పట్టించుకోకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రానికి ఈఈల సంతకాలతో పూర్తిస్థాయి నివేదికను సమర్పించాలని, ఇకపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలుంటాయని స్పష్టం చేశారు.అదేవిధంగా చలివేంద్రాల్లో త్రాగునీటిని సక్రమంగా ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండ్ చేస్తామని,మొదటి హెచ్చరికగా గోరంట్ల ప్రాంత ఎమినిటి కార్యదర్శి, ఏఈ,డిఈఈలకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు.డ్రైన్లలో పూడికతీత పనుల్లో భాగంగా తొలగించిన పూడికను 24 గంటల లోపు వేరే ప్రాంతానికి తరలించాలని, ఈ పనుల్లో బాలకార్మికులను ఉపయోగించరాదని స్పష్టం చేశారు. టెండర్ నిబంధనలు పాటించని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని, పని సమయంలో కార్మికులకు తగిన రక్షణ పరికరాలను తప్పనిసరిగా అందించాలన్నారు. నగరంలో జరుగుతున్న, పూర్తయిన అభివృద్ధి పనుల వివరాలను ఈఈల సంతకాలతో రెండు రోజుల్లో అందజేయాలని,పబ్లిక్ టాయిలెట్ల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సమావేశంలో ఎస్ఈ వెంకటేశ్వరరావు,అదనపు కమిషనర్ (ఇంచార్జి) సాంబశివరావు, ఈఈలు సుందర్రామిరెడ్డి, విష్ణు, వేణు, కళ్యాణరావు, డిఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.



# వివాహ బంధం ఒక సామాజిక బాధ్యత




- **సైకాలజిస్ట్ డాక్టర్ పల్లవి**

**జగ్గయ్యపేట, మే 4:మనం న్యూస్ :** వివాహ బంధాన్ని ఒప్పందంగా కాకుండా బాధ్యతగా గుర్తించాలని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ పల్లవి అన్నారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో వివాహ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు పరిష్కార మార్గాలపై ఆదివారం కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక జూమ్ మీటింగ్ లో పలువురు ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు. నిపుణుల పలు కీలక సూచనలు చేశారు. ప్రదాన వక్త పాల్గొన్న డాక్టర్ పల్లవి సైకాలజిస్ట్ మాట్లాడుతూ వివాహ బంధాన్ని కేవలం ఒక ఒప్పందంగా కాకుండా బాధ్యతగా గుర్తించాలని పిలుపునిచ్చారు. మ్యాట్రిమోనియల్ గ్రూపుల ద్వారా కేవలం సంబంధాలు చూపడమే కాకుండా, కౌన్సెలింగ్ ద్వారా వారిలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని తెలిపారు.డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ పెళ్లి విషయంలో యువతీ యువకులలో మానసిక ఒత్తిడి పెరిగిందని, అవసరమైన స్థాయి కంటే ఎక్కువ కోరికలు పెంచుకోవడం వల్ల వివాహాలు ఆలస్యమవుతున్నాయని విశ్లేషించారు. ప్రముఖ అడ్వకేట్ జే శ్రీనివాసరావు పెరుగుతున్న విడాకుల కేసుల గురించి మాట్లాడుతూ, చిన్న చిన్న విభేదాలకు కోర్టుల వరకు వెళ్లడం సరికాదని, సహనం మరియు అవగాహనతో బంధాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమ నిర్వాహకులు కర్లపాటి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్, సామాజిక వేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ, నేటి తరం పెళ్లిళ్లలో వస్తున్న మార్పులను వివరించారు. సంబంధాల ఎంపికలో తల్లిదండ్రులు కేవలం ఆస్తులకు, జాతకాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా, పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోని సరయిన సమయానికి వివాహం చేయాలని సూచించారు. యువతలో పెరుగుతున్న వివాహ విముఖత సామాజికంగా ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. వివాహాన్ని కేవలం ఇద్దరు వ్యక్తుల వ్యక్తిగత విషయంగానో లేదా రెండు కుటుంబాల కలయికగానో మాత్రమే చూడటం సరికాదన్నారు. వివాహాన్ని ఒక 'సామాజిక బాధ్యత' బావించాలని పేర్కొన్నారు. సమాజం అనేది అనేక కుటుంబాల కలయికని ఒక ఆరోగ్యకరమైన వివాహ బంధం ద్వారా ఏర్పడే కుటుంబం సమాజానికి ఒక క్రమశిక్షణ కలిగిన పౌరులను అందిస్తుందని అన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నమైతే ఆ ప్రభావం నేరుగా సమాజం మీద పడుతుందన్నారు. సాంస్కృతిక వారసత్వం, ఆర్థిక మరియు సామాజిక భద్రత వివాహం బంధం ద్వారానే సాద్యపడతాయని పేర్కొన్నారు. సమాజంలోని మేధావులు, కుల పెద్దలు మరియు సామాజిక కార్యకర్తలు నేటి యువతకు హితబోధ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న నిపుణులు తల్లిదండ్రుల అంచనాలు, యువతలో పెరిగిన కోరికలు, పర్ఫెక్ట్ మ్యాచ్ కోసం నిరీక్షణ వల్ల కలిగే అనర్థాలు మరియు విడాకుల కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మ్యాట్రిమోనియల్ గ్రూప్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

# రానున్న ఐదు రోజులు ఎండల తీవ్రత

- **41డిగ్రీల సెల్సియస్ నుండి 54డిగ్రీల సెల్సియస్ వరకు ఎండ వేడిమి**
- **ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దు.**
- **జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ**



**గుంటూరు, మే 4 (మనంప్రతినిధి):** రానున్న ఐదు రోజుల పాటు జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండనుందని, ప్రజలు అప్రవ త్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రానున్న ఐదు రోజులలో వేసవి తీవ్రత (హీట్ ఇండెక్స్) అధికంగా ఉంటుందని సూచించిందని అన్నారు. 41డిగ్రీల సెల్సియస్ నుండి 54డిగ్రీల సెల్సియస్ వరకు ఎండ వేడిమి ఉండవచ్చని తెలియజేసిందన్నారు. గుంటూరు తూర్పు, మేడికొండూరు, కొల్లిపర, మంగళగిరి, పొన్నూరు ఫిరంగిపురం, చేబ్రోలు, పెదనందిపాడు, తాడేపల్లి, తాడికొండ, గుంటూరు పశ్చిమం, పెదకాకాని, కాకుమాను,తెనాలి, వట్టిచెరుకూరు, తుళ్ళూరు, దుగ్గిరాల, ప్రత్తిపాడు మండలాలు ఈ ప్రభావానికి లోన అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అత్యవసర పనులు ఉంటే మినహా ప్రజలు ఎవరు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు బయటకు రావద్దని ఆయన సూచించారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు.చిన్నారులు, వయసు మీరినవారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్ కు గురికాకుండా అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపి, తలపాగా వంటివి ధరించాలన్నారు.చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగవద్దని సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజలకు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

# పేదల కష్టంలో అండగా ఎమ్మెల్యే నసీర్

- **మోతీలాల్ నగర్ నిర్వాసితులకు ఆర్థిక సాయం**
- **40 కుటుంబాలకు రూ.2 లక్షలు అందజేత**
- **అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని భరోసా**

**గుంటూరు, మే,4,(మనం న్యూస్):** మోతీలాల్ నగర్ నిర్వాసితులను నా సొంత కుటుంబ సభ్యులుగా భావించి అండగా నిలుస్తాననే మాటపై నిలబడతానని, ఏ కష్టమొచ్చినా తోడుగా ఉంటానని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక తూర్పు శానసనసభ్యుల కార్యాలయంలో మోతీలాల్ నగర్ నిర్వాసితుల్లో 40 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున రూ.20 లక్షల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధితో వ్యవహరిస్తామని తెలిపారు. తప్పనిసరి పరిస్థితుల్లో, అభివృద్ధిలో భాగంగానే మోతీలాల్ నగర్ లో ఇళ్ల కూల్చివేత చేపట్టారని చెప్పారు. నిర్వాసితులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేశాక ఖాళీ చేయించామని తెలిపారు. తొలుత వారికి కేటాయించిన కొర్నెపాడు ప్లాట్లలో ఇళ్ల కేటాయింపునకు చర్యలు తీసుకున్నామని, కానీ అక్కడ సాధ్యపడకపోవడంతో చౌడవరంలో ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశామని తెలిపారు. మోతీలాల్ నగర్ వాసుల్లో అధికశాతం మంది కూలీలు కావడంతో ప్రయాణ ఖర్చులు అధికమవుతాయనే ఉద్దేశంతో గుంటూరులోనే అద్దెకు తీసుకుని నివాసం ఉంటున్నారని చెప్పారు. మోతీలాల్ నిర్వాసితులకు తాను చెప్పిన విధంగా ఆర్థిక సాయం అందిస్తున్నానని, ఇదే కాకుండా ఎలాంటి అవసరం వచ్చినా ఆదుకునేందుకు ముందుంటానని భరోసా కల్పించారు. వైసీపీ నాయకులు పని గట్టుకుని దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించబోరని హెచ్చరించారు. గత పదేళ్లలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి ఆనవాళ్లు ఎక్కడా కనిపించ లేదని, తాము అధికారం చేపట్టిన కేవలం 18 నెలల కాలంలోనే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని వాళ్లు పేదల ఇళ్లపై రాజకీయం చేస్తుంటే ప్రజలు చీదరించుకుంటున్నారని మండిపడ్డారు. మోతీలాల్ నగర్ వాసులు నివాసాలపై ఆందోళన పడాల్సిన అవసరం లేదని చెప్పారు.



# పి.జి.ఆర్.ఎస్‌కు 433అర్జీలు

**గుంటూరు , మే 4 :(మనం న్యూస్ ప్రతినిధి):** జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 199 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 199, పోలీస్ సూపరింటెండెంట్ కార్యాలయంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 163 అర్జీలు, గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 5 అర్జీలు, తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 24 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 36, మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 6 అర్జీలు అందాయి.సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలోజాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. అర్జీదారులు పింఛన్లు, రేషన్ కార్డులు, గృహాలు మంజూరు చేయాలని, భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్జీలను సమర్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు రవీంద్ర బాబు, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు కె.వి.వి సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎస్.ఎస్.వి.రమణ, ఇన్ ఛార్జ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రావణ్ బాబు, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పర్యాటక అధికారి రమ్య, దేవదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ మాధవి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి బి.వి.రంగా రావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి,ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ,తదితరులు పాల్గొన్నారు.



## చిన్ని గణ క్రికెట్ టోర్నమెంట్ సీజన్-2 బొండా సిద్ధార్థ చేతుల మీదుగా ప్రారంభోత్సవం



- టాస్ నిర్వహించి జట్లకు శుభాకాంక్షలు
- క్రీడాకారులతో క్రికెట్ ఆడిన యువ నాయకుడు

**విజయవాడ సెంట్రల్ మే 04 (మనం న్యూస్):** సోమవారం ఉదయం సింగ్నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో నిర్వహించిన చిన్ని గణ క్రికెట్ టోర్నమెంట్ ప్రీమియర్ సీజన్ 2 కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్లో పాల్గొన్న జట్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ టాస్ నిర్వహించారు. అనంతరం క్రీడాకారులతో క్రికెట్ ఆడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా బొండా సిద్ధార్థ మాట్లాడుతూ సింగ్నగర్ మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో ప్రీమియర్ క్రికెట్ లీగ్ రెండో సీజన్ ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వేసవి సెలవుల్లో యువతకు, పిల్లలకు క్రీడలపై ఆసక్తి పెంచే ఇటువంటి కార్యక్రమాలు అత్యంత అవసరమని తెలిపారు.హాకీ, క్రికెట్, ఫుట్బాల్, బాస్కెట్బాల్ వంటి అన్ని క్రీడలను ప్రోత్సహించడం అవసరమని, క్రీడల ద్వారా పిల్లల్లో స్పోర్టివ్ స్పిరిట్ పెంపొందుతుందని చెప్పారు. ఫిట్నెస్తో పాటు పోటీ పరీక్షల్లో కూడా విజయం సాధించేందుకు క్రీడలు దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్లో బాంబే కాలనీ, సింగ్నగర్, పైకాపురం ప్రాంతాల నుంచి సుమారు 60 జట్లు పాల్గొనడం అభినందనీయమని తెలిపారు, దాదాపు 10 రోజులపాటు హార్ట్ టెన్నిస్ బాల్తో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్లు నిర్వహించడం మంచి ప్రయత్నమని అభిప్రాయపడ్డారు.ఇటువంటి ప్రీమియర్ లీగ్లను భవిష్యత్తులో మరింత ప్రోత్సహించేందుకు పూర్తి స్థాయిలో మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. అవసరమైతే స్టేడియంను అభివృద్ధి చేసి, ప్రామాణిక క్రికెట్ వేదికగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేవలం క్రికెట్ మాత్రమే కాకుండా బాస్కెట్బాల్, ఫుట్బాల్, త్రోబాల్ వంటి ఇతర క్రీడల్లో కూడా యువత, ముఖ్యంగా మహిళలు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రతిభ ఉన్నవారికి అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలియజేసి, పాల్గొన్న అన్ని జట్ల సభ్యులకు ఆల్ ది వెరీ బెస్ట్ తెలిపారు, గెలుపోటములను స్పోర్టివ్ స్పిరిట్తో స్వీకరించాలని సూచించారు.



## పొలిట్ బ్యూరో సభ్యురాలిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి
# నియామకం పట్ల అభినందనల వెల్లువ



- ఫిజియోథెరఫిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ
- సమస్యలపై స్పందించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి

**గుంటూరు, మే,4,(మనం న్యూస్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యురాలిగా నియమితులైన గళ్ళా మాధవిని ఆమె క్యాంపు కార్యాలయంలో పలువురు నాయకులు, ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ వెంకటేష్ యాదవ్ ఎమ్మెల్యే గళ్ళా మాధవిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా, ఫిజియోథెరఫిస్ట్ ఫెడరేషన్ - ఆంధ్రప్రదేశ్ సంఘ సభ్యులు సోమవారం ఎమ్మెల్యే ని క్యాంపు కార్యాలయంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. బాపట్ల వెంకట హరికృష్ణ, కార్యదర్శి డా. సుభాని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ప్రధానంగా ఫిజియోథెరఫీ రంగానికి ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఫిజియోథెరపీ విభాగాలను ఆధునీకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. వారి వినతులను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యే గళ్ళా మాధవి , సంబంధిత అంశాలను పరిశీలించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డా. ఏడుకొండలు, డా. ఇమ్రాన్ ఖాన్, డా. రాజేంద్ర ప్రసాద్, డా. దయాకర్ రావు, డా. నాగ జ్యోతి, హారిక ఫిజియోథెరపీ కాలేజీ ఫిజియోథెరపిస్టులు , ఇతరులు పాల్గొన్నారు.

# ఎన్సీసీతో నాయకత్వ లక్షణాలు

**ఉయ్యూరు మే 4 (మనం న్యూస్):** విద్యార్థుల్లో చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించడంలో ఎన్సీసీ తో ఉపయోగపడుతుందని కాకినాడ గ్రూప్ కమాండర్ కల్నల్ రితిన్మోహన్ అగర్వాల్ అన్నారు. శ్రీవిశ్వశాంతి స్కూల్ ప్రాంగణంలో జరుగుతున్న ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్సీసీ వార్షిక శిక్షణ శిబిరాన్ని ఆదివారం ఆయన సందర్శించి శిబిరం నిర్వహణ, శిక్షణ విధానాలపై సమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్సీసీ ద్వారా విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం వంటి విలువలు అలవడతాయన్నారు. భవిష్యత్తులో బాధ్యతలగల పౌరులుగా ఎదగడానికి బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు. క్యాంపు కమాండెంట్ గ్రూప్ కెప్టెన్ కేవీ శ్రీనివాసు



మాట్లాడుతూ, ఈనెల 1న ప్రారంభమైన వార్షిక శిక్షణ శిబిరం 10న ముగుస్తుందన్నారు. శిబిరంలో భాగంగా రేంజ్ ఫైరింగ్, యాంకర్ స్టిమ్యులేషన్, డ్రిల్, సాంస్కృతిక కార్యక్రమాలు, మానసిక, శారీరక వికాసానికి ఆటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదేవిదంగా విద్యార్థుల్లో ఆధ్యా త్మికతతో కూడిన సేవా దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడు తున్నట్లు వివరించారు. ఏఓ ఫ్లైట్ లెఫ్టినెంట్ సూరజ్ సింగ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ జాన్సన్, జూనియర్ వారెంట్ ఆఫీసర్లు కేఆర్ సూరజ్, రోషన్ ప్రభాత్, జీసీఐ హారిక, ఎన్సీసీ ఆ ఫీసర్లు, ఐ శ్రీనివాస్, రామమోహన్, రవి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆటల పోటీలు

**ఉయ్యూరు మే 4 (మనం న్యూస్):** ఉయ్యూరు శాఖ గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరంలో సోమవారం విద్యార్థులకు అటల పోటీలు నిర్వహించారు. బాలికలకు ఖోఖో, బాలురకు కేరమ్స్ తదిర పోటీలు నిర్వహించారు. అనంతరం స్పోకెన్ ఇంగ్లీషు, గ్రామర్ ఇతర అంశాలను ఉపాధ్యాయుడు పి సతీశ్ విద్యార్థులకు వివరించారు. కథల పుస్తకాలు చదివించి అందులో నీతిని తెలియచేశారు. గ్రంథాలయ అధికారి బి రమణి, సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దే బాధ్యత మాదే



- టిడిపి జాతీయ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

**ఉయ్యూరు మే 4 (మనం న్యూస్):** కూటమి ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని మాజీ ఎమ్మెల్సీ వై వి బి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఉయ్యూరు ఆర్టీసీబస్టాండ్ ప్రాంగణంలో మాజీ కౌన్సిలర్ తెనాలి పద్మావతి ద్వారా నిర్మించనున్న పీవీఎస్ గ్రాండ్ ఫంక్షన్ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పెనమలూరు శాసన సభ్యులు బోడె ప్రసాద్ , రాజేంద్ర ప్రసాద్ సంయుక్తంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టి చిన్న వ్యాపారాలకు సబ్సిడీ రుణాలు ఇవ్వడం ద్వారా మహిళలు వ్యాపార వేత్తలుగా ఎదిగి ఆర్థికంగా బలంగా నిలబడే అవకాశం కలుగుతుందని అన్నారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ ఒక ప్రాంతంలో కొత్త వ్యాపారం ప్రారంభించడం ద్వారా ఆ చుట్టుపక్కల ప్రాంతాలు కూడా అభివృద్ధి చెంది జనసంచారం పెరిగి వ్యాపారాభివృద్ధి చెందుతుందని అన్నారు.కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాతి అని అందుకనే చంద్రబాబు గారు చట్టసభల్లో ముప్పైమూడు శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు జంపాన గుర్నాథరావు, కే వాసు,చిరంజీవి, అజ్మతుల్లా, నిడుమోలు పూర్ణ ,జయదేవ్,కుటుంబరావు, జనసేన నాయకులు రమణ,చిన్న కోటయ్య, కంకర శ్రీను, ప్రసాద్,టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల సర్వే ప్రారంభం తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్

## అధికారులకు పత్రాలను సమర్పించి సర్వేకు సహకరించాలని సూచన




**విజయవాడ తూర్పు మే 04 (మనం న్యూస్ ):** తూర్పు నియోజకవర్గంలో కొండ ప్రాంతాలు, ఆక్రమిత ప్రాంతాల్లో ఇళ్లు నిర్మాణం చేసుకున్నవారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని, ఈ సర్వే సోమవారం నుంచి ప్రారంభమైనదని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెల్లడించారు. సోమవారం నాడు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఇళ్ల పట్టాల మంజూరుకు ముందస్తు సర్వేకు సంబంధించిన కరపత్రాన్ని శాసనసభ్యులు గద్దె రామమోహన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో మూడు నెలల్లో కొండ మరియు అక్రమిత ప్రాంతాల్లోని వారికి ఇళ్ల పట్టాలు మంజూరుకు చర్యలు తీసుకొనవలసినదిగా కలెక్టరు ని ఆదేశించారని తెలిపారు. పట్టాల మంజూరుకు అవసరమైతే క్లాసిఫికేషన్లో మార్పులు చేసి ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వివరించారు. ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు సర్వే కొరకు ప్రభుత్వ అధికారులను నియమించారని, వారి ప్రక్రియ సోమవారం నుండి ప్రారంభమైనదని వెల్లడించారు. సర్వే టీము ఇంటికి వచ్చినపుడు వారికి సరైన సమాచారాన్ని అందించి, వారు కోరిన పత్రాల జెరాక్సులను సమర్పించాలని సూచించారు. తమ స్థలానికి చెందిన పట్టాలు, స్థలం చేతులు మారిన వివరాల డాక్యుమెంట్లు, ఇంటి పన్ను రసీదు, నీటి పన్ను రసీదు, కరెంటు బిల్లు, ఇంటి ఫోటో, కుటుంబ సభ్యులందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డుల జిరాక్సు కాపీలను సిద్ధం చేసుకోవాలని గద్దె రామమోహన్ తెలిపారు. ఇందుకొరకు స్థానిక కూటమి నాయకులందరు అధికారులకు, ప్రజలకు అనుసంధానంగా ఉంటారని చెప్పారు. ప్రభుత్వ అధికారులు తమ ప్రాంతానికి ఎపుడు వస్తారనే విషయాన్ని స్థానిక కూటమి నాయకులు వద్ద నుండి ముందుగానే తెలుసుకొని తమ పత్రాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఉద్యోగ, వ్యాపార పనులకు వెళ్లేవారు పై పత్రాలను ఇంటిలోని వారికి అందజేసి వెళ్లాల్సిందిగా కోరారు. అధికారులు ఏమేమి సమాచారం కోరతారు అనే నమూనాను కూడ స్థానిక నాయకుల నుండి పొందవచ్చునని శాసనసభ్యులు తెలిపారు. ప్రభుత్వ అధికారులు వచ్చినపుడు వారికి సహకరించి పై పత్రాలు సిద్ధంగా ఉంచితే సర్వే పని త్వరితగతిన పూర్తవుతుందని, తద్వారా ఇళ్ల పట్టాల మంజూరు ప్రక్రియ వేగవంతమవుతుందని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తెలిపారు. 2014 నుంచి 2019 వరకు, ఆ తదుపరి 2024 నుంచి ఇళ్ల పట్టాల మంజూరు కొరకు ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని, ఈనాటికి ఇళ్ల పట్టాల సమస్య పరిష్కారం దిశగా వెళుతోందని, దీనిని కూడ కొందరు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమములో ముమ్మనేని ప్రసాద్, పడాల గంగాధర్, దాసరి గేబ్రియేల్, తాడి బాబూరావు, బచ్చులకూరి విజయకుమార్, నందిపాటి దేవానంద్, రేపాలకుల శ్రీను, పడాల వాసు, పీరుబాబు, హయత్ ఖాన్, గోగుల ఏసు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమంగా కలిగి ఉన్న కేసులో నిందితునికి 8 నెలల కఠినకారాగార జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

**విజయవాడ తూర్పు మే 04( మనం న్యూస్ ):** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి లోని పోలీస్ వారికి రాబడిన పక్కా సమాచారం మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గద్ద బొమ్మ సెంటర్ వద్ద అక్రమంగా గంజాయి కలిగి ఉన్న విజయవాడ వాంబేకాలనికి చెందిన ముదరబోయిన నాగరాజు (23 సం.) ను అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి 500 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది సదరు ఘటనపై క్రైమ్ నెంబర్ .ఘా.51 /2022ఖ/ఖి 8(ఇ) ట/ఠీ 20(ఛ) (జీజీ) (ఆ) ాజ ఎన్ డి పి ఎస్ యాక్ట్ గా కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం ముదరబోయిన నాగరాజు (23 సం.) ను అరెస్ట్ చేసి న్యాయస్థానం నందు హాజరుపరిచిన అప్పటి వన్ టౌన్ ఎస్.ఐ. ఆర్.వి.ఎన్.మూర్తి ఈ కేసులో నింధితుడైన విజయవాడ వాంబేకాలనికి చెందిన ముదరబోయిన నాగరాజు (27 సం.) పై నేరం ఋజువైనందున ది.04.05.2026వ తేదీన చీఫ్ జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జ్ బి. రాధా రాణి నిందితునికి 8 నెలల కఠినకారాగార జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది. నాగరాజు చిన్నతనంలోనే గంజాయి సేవించడానికి అలవాటు పడి చెడు వ్యసనాలకు లోనై తన జల్సాల కోసం దొంగతనాలు చేసేవాడు, ఈ విధంగా ఇతనిపై వన్ టౌన్ మరియు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలో పలు దొంగతనం కేసులు కలవు.ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వై. శివ ప్రసాద్, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ పి.జగదీశ్వరరావు , ప్రస్తుత వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గుణరాం మరియు సి. ఎం. ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 09 మంది సాక్షులను విచారించడం జరిగింది.

# అత్యాధునిక అయుష్మాన్ ఫిజియోథెరపీని ప్రారంభించిన తూర్పు ఎమ్మెల్యే



**విజయవాడ తూర్పు మే 04( మనం న్యూస్):** అమరావతి రాజధానిలో అత్యాధునిక ఆసుపత్రులు, ఫిజియోథెరపి సెంటర్లు, లేబొరేటరీలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. సోమవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ లో 'ఆయుష్మాన్ ఫిజియోథెరపీ సెంటర్' ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ వైద్యులు సౌజన్య, రామకృష్ణ కలిసి ఈ ఫిజియోథెరపి సెంటర్ను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అమరావతి పరిధిలో అత్యాధునిక వైద్యచికిత్సలు అందించే ఆసుపత్రులు, లేబొరేటరీలు, ఫిజియోథెరపి సెంటర్లు ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. కీళ్ళ ఆపరేషన్లు, గుండె ఆపరేషన్లు ఇలా ఏ ఆపరేషన్ చేయించుకున్న తర్వాతనైనా ఫిజియోథెరపి తప్పకుండా చేయించుకోవాలని, దానివల్ల త్వరగా రికవరీ అయి సాధారణ జీవితాన్ని స్వల్పకాలంలో పొందవచ్చునని పేర్కొన్నారు. అలాంటి ఫిజియోథెరఫీ సెంటర్ను ఇక్క ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ తాను దుబాయ్లోని అబుదాభిలో ఫిజియోథెరఫీ చేశానని చెప్పారు. అందరికి సౌకర్యవంతంగా ఉండేలా సెంటర్ను తీర్చిద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీను, గొరిపర్తి నామేశ్వరరావు, లక్ష్మి , పెద్ది అన్నారావు, పులమోలు లక్ష్మి, గుండు శ్రీను, పోలుకొండ రామమోహన్, షేక్ సుభాని, మహేష్, రాజేష్, గల్లా సుబ్బారావు, అర్జా రంగ, సలీమ్, రాధా, బండారు కుమారి, రవి తదితరులు పాల్గొన్నారు.

# 63వ డివిజన్ తెలుగు తల్లి పార్కు అభివృద్ధి పనులకు పది లక్షల రూపాయలతో శంకుస్థాపన చేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమా



**విజయవాడ సెంట్రల్ మే 04( మనం న్యూస్):** తెలుగుతల్లి పార్క్ ల్లో 10 లక్షల రూపాయలతో స్థానికుల అభ్యర్థనల మేరకు అదనపు పనులు సోలార్ లైట్స్ ఐమాక్స్ లైటింగ్ ఏర్పాట్లు, యోగా ప్లాట్ఫామ్ క్రీడా సదుపాయాలు, మహిళలు, వృద్ధులకు ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటుకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమా.సోమవారం ఉదయం 63వ డివిజన్ ఉడా కాలనీ గత ప్రభుత్వం లో ప్రజలు ఎదుర్కొన్న ప్రతి సమస్యకు పరిష్కారం కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, 2024కు ముందు మరుగునపడిన అనేక సమస్యలను గుర్తించి, వాటిని దశలవారీగా పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని, ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి నేరుగా విజ్ఞప్తులు స్వీకరించి, వాటిని వేగంగా పరిష్కరించడం జరుగుతోందని.నియోజకవర్గంలోని పార్కులను సమగ్రంగా అభివృద్ధి చేస్తూ, వాటిని ప్రజలకు ఉపయోగకరమైన ప్రజా వనరులుగా మార్చుతున్నామని, ఓపెన్ జిమ్ములు, వాకింగ్ ట్రాక్లు, పిల్లల ఆటపాట పరికరాలు, విశ్రాంతి కోసం బెంచీలు, సుందరమైన హరిత వాతావరణం వంటి సదుపాయాలు కల్పించడంతో పార్కుల వినియోగం గణనీయంగా పెరిగిందన్నారు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, యువత ఆరోగ్య పరిరక్షణలో భాగస్వాములు అవుతూ పార్కులను సమర్థంగా వినియోగించుకుంటున్నారని.తెలుగు తల్లి పార్కు సంబంధించి స్థానికులు సూచించిన అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోలార్ లైట్లు, ఐ మ్యాక్స్ లైట్లు, యోగా ప్లాట్ఫామ్, అదనపు క్రీడా సదుపాయాలు వంటి అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు, ప్రజల అవసరాలను గుర్తించి, వాటిని వెంటనే అమలు చేయడం తమ పాలన యొక్క ముఖ్య లక్షణమని.రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, అభివృద్ధి కార్యక్రమాలను ఎక్కడా నిలిపివేయకుండా గత 22 నెలల్లో సుమారు ₹350 కోట్ల మేర నిధులను సెంట్రల్ నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేసినట్లు, రోడ్లు, డ్రెయిన్లు, పాఠశాలలు, పారిశుద్ధ్యం, ప్రజా భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సమగ్ర అభివృద్ధిని సాధిస్తున్నామని.రాష్ట్రంలోనే ఒక ఆదర్శ (మోడల్) నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని, ప్రజల సహకారం, సూచనలు తమకు మార్గదర్శకంగా ఉంటాయని, భవిష్యత్తులో కూడా ఇదే బాధ్యతతో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో:- మాజీ కార్పొరేటర్లు మోదుగుల తిరుపతమ్మ, పైడి తులసి, డివిజన్ అధ్యక్షులు లబ్బా వైకుంఠం, ప్రధాన కార్యదర్శి కోలా శ్రీను, ఇంచార్జ్ మోత్కూరి కాసిం, బత్తుల కొండ, లబ్బా దుర్గా, ఎస్.కె మెహర్, దుర్గసి రాము, బాజీ, తదితరులు పాల్గొన్నారు.


# పవళింపు సేవతో వైభవంగా ముగిసిన వేదాద్రి నారసింహుని కళ్యాణ ఉత్సవాలు



**జగ్గయ్యపేట మే 04 మనం న్యూస్ :** జగ్గయ్యపేట మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం వేదాద్రి శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం రాత్రి స్వామి వారి పవళింపు సేవతో వైభవంగా ముగిసాయి. యన్.టి.ఆర్. జిల్లా, జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామములో పవిత్ర కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానము నందు గత నెల 26వ తేదీనుండి ప్రారంభమై వైభవోపేతముగా నిర్వహించబడిన బ్రహ్మోత్సవములుఆదివారం రాత్రి ద్వాదశ సేవలు, ద్వాదశ ఆరగింపులు, శ్రీ పుష్పయాగం, పర్యంకాసనోత్సవము (పవళింపు సేవ) కార్యక్రమములతో ఘనంగా ముగిసాయి. శ్రీ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు విజయవంతముగా జరుగుటకు నందిగామ రెవెన్యూ డివిజనల్ అధికారి కె. పోసి బాబు అధ్యక్షతన దేవదాయ శాఖతో సమన్వమయి సేవలను అందించిన పోలిస్ శాఖ, విద్యుత్ శాఖ, వైద్య శాఖ, అగ్నిమాపక శాఖ, ఆర్.టి.సి, ఆర్ బి, మత్స్య శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులకు, వేదాద్రి గ్రామ పంచాయితీ మరియు తదితర ప్రభుత్వ శాఖల అధికారులకు దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణఇందిరా దత్తు మరియు కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్ బాబు ధన్యవాదములు తెలియ చేశారు.

## మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన వెంకట్రావు

**తాడేపల్లి, మే 4, మనం న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు సోమవారంఇద్దరికి పంపిణీ చేశారు.తాడేపల్లి పట్టణం 21వ వార్డ్ కి చెందిన జల్లా చిన్నబాబుకి 41,084/- వేల రూపాయలు,22 వ వార్డ్ కి చెందిన దూళ్ళి దిలీప్ శ్రీరామ్ కి 40,643/- వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కులను అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు చేయించిన మంత్రి నారా లోకేష్ కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గాజుల శ్రీనివాసరావు, సిహెచ్ హరినాథ్ ,గరిక అంకలరావు కొసరాజు శైలేజా,అన్నం కుసుమ,పత్రిపల్లి కృష్ణవేణి పాల్గొన్నారు.



## మంత్రి నారా లోకేష్ చొరవతో ఉండవల్లిలో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**తాడేపల్లి, మే 4, మనం న్యూస్:** ఎంటిఎంసి పరిధిలోని ఉండవల్లి గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ చొరవతో, దివీస్ లాబొరేటరీస్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్ను సోమవారం టీడీపీ మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ,టిడిపి తాడేపల్లి మండల అధ్యక్షులు దాసరి కృష్ణ,ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర,తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ లు ప్రారంభించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు నాణ్యమైన తాగునీరు అందించేందుకు మంత్రి నారా లోకేష్ దివీస్ లాబోరేటోరీస్ వారి సహకారం తో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయించారని,ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించే నాయకత్వం నారా లోకేష్ దని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంటిఎంసి డి ఈ,రాము,రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దోప్పులపూడి జ్యోతి బస్,టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రాయపూడి కిరణ్, వల్లభాపురం స్వర్ణ శంకర్,గాదె శ్రీనివాసరావు,శిగిరి శెట్టి లీలా కృష్ణ,సనక బుజ్జి బాబు, కూనపు రెడ్డి రమేష్, దోప్పలపూడి నరేష్,కట్టేపోగు నాగ భూషణం,ఢీకొల్లు చైతన్య,బొబ్బా రవి తేజా, లాం నరేష్, రాఘవ,జాలాది కిరణ్, సంకురు రవేంద్ర, పత్తి పాటి నవీన్, కూరపాటి రజని,సత్య, పి.శ్రీనివాస్, ఎన్.శ్రీకాంత్, టి.ఉదయ్,వెల్ఫేర్ ఆఫీసర్ రామకృష్ణ, వాటర్ డిపార్ట్మెంట్ జయరాం, పాల్గొన్నారు.



### మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో జంగాల వెంకటేష్ సహకారంతో 50 వాటర్ క్యాన్లు అందచేత

మంత్రి నారా లోకేష్ చొరవతో దివిస్ లేబరేటరీ వారి సహకారంతో ఉండవల్లిలో ఏర్పాటుచేసిన వాటర్ ప్లాంట్ వద్ద మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తెలుగు యువత గుంటూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్,20 లీటర్ల పట్టే వాటర్ క్యాన్లు 50 మందికి అందజేశారు.

## మీ భూమి - మీ హక్కు రీ సర్వే పాస్ పుస్తకాల పంపిణీ

- **రైతుల హక్కులకు రాజముద్ర గత పాలనలో జరిగిన తప్పులపై ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య విమర్శలు..**

**వీరులపాడు,మే 4,(మనం న్యూస్):** వీరులపాడు మండలం కొనతాలపల్లి మరియు అల్లూరు గ్రామాలలో సోమవారం నాడు మీ భూమి - మీ హక్కు కార్యక్రమం కింద రీ సర్వే అనంతరం ప్రభుత్వ రాజముద్రతో కూడిన కొత్త పాస్ పుస్తకాలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నేతలతో కలిసి రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, రీ సర్వే ద్వారా భూములపై స్పష్టమైన హక్కులు రైతులకు కల్పించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ రాజముద్రతో ఇచ్చే పాస్ పుస్తకాలు రైతులకు భద్రత, నమ్మకం కలిగిస్తాయని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు.గత వైసిపి పాలనపై విమర్శలు గుప్పిస్తూ, రైతు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మలు ముద్రించడం రాజకీయ ప్రయోజనాల కోసమేనని, అది రైతుల గౌరవానికి విరుద్ధమని అన్నారు. ఆ చర్యలు గత ప్రభుత్వ పిచ్చి పరాకాష్టకు ఉదాహరణగా నిలిచాయని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడి, వారి హక్కులను కాపాడటమే కాకుండా పారదర్శక పాలన అందిస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## తెలుగుదేశం, బిజెపి నాయకులు హిందువుల మనోభావాలతో ఆడుకుంటున్నారు




- **రామలింగేశ్వర స్వామి కోనేరు ఆక్రమణలు తొలగించాలని డిమాండ్ చేస్తున్నాన**
- **వైఎస్ఆర్సీపి జాయింట్ సెక్రెటరీ మద్దుకూరు సాయిబాబు.**

**నందిగామ,మే 4,(మనం న్యూస్):** నందిగామ రామలింగేశ్వర స్వామి దేవాలయం కోనేరు ఆక్రమణలు తొలగించమని హైకోర్టు ఆదేశాలిస్తే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు రెవిన్యూ అధికారులు ఎందుకు ఆక్రమణలు తొలగించడం లేదు అధికారులకు చట్టం న్యాయస్థానాలు అంటే గౌరవం లేదా? స్టేట్ వైఎస్ఆర్సీపి జాయింట్ సెక్రెటరీ మద్దుకూరు సాయిబాబు. కోనేరు ఆక్రమణలు చేసిన వారికి, ఆక్రమణలు చేసి ఇల్లు కట్టుకున్న వారికి స్థానిక ప్రజాప్రతినిధులు మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని దొంగ హామీలు ఇస్తున్నారు. మీకు ఎటువంటి భయం లేదు మిమ్మల్ని కాపాడే బాధ్యత నాదని హామీలు ఇస్తున్నారు. ఒకవైపు హైకోర్టు ఆక్రమణలు తొలగించమని ఆదేశాలు ఇస్తే అధికార పార్టీ అయినా మీరు, బాధ్యతగా ఉండవలసిన మీరు, మీరు మీ ఓట్ల కోసం ఓట్ల రాజకీయం కోసం దొంగ హామీలు ఇస్తున్నారు. నిజంగా అక్కడున్న నిర్వాసితులే దొరికారా నీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే నిర్వాసితులు అందరికీ వేరే ప్రాంతంలో స్థలం ఇప్పించాలి, వారి అందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వండి స్థానిక ప్రజాపతి తీసుకోవాల్సిన బాధ్యత ఇది. హైకోర్టు ఆర్డర్ నేడు కాకపోతే పది రోజులు కైనా అధికారులు పాటించాలి. ఆ విషయంస్థానిక ప్రజాప్రతినిధులు కూడా తెలుసు అవి తొలగిస్తారు అని కాకపోతే మేము కష్టపడ్డాం మీ కోసమని కానీ ఫలించలేదని చెప్పడానికి మీరు నిర్వాసితులకు మేమున్నామని ఇలా హామీలు ఇస్తున్నారు. నిర్వాసితులు మీరు కూడా స్థానిక ప్రజాప్రతినిధులను ఇవి అడగండి మీకు చిత్తశుద్ధి ఉంటే మాకు వేరే ప్రాంతంలో ఇల్లు కట్టించమని అడగండి. తెలుగుదేశం పార్టీ నాయకులను, బిజెపి పార్టీ నాయకులును ఒకటే అడుగుతున్నాను హిందూమత పార్టీ మీది, హిందూ మతానికి చెందిన దేవాలయం రామలింగేశ్వర స్వామి దేవాలయం కోనేరు ఆక్రమణలు గురైతే హైకోర్టు ఆక్రమణలు తొలగించమని ఆదేశాలు ఇస్తే బిజెపి నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు కొమ్ముకాస్తారా తెలుగుదేశం పార్టీ నాయకులకు ఊడిగం చేస్తార? బిజెపి ఇక్కడ అధికారంలో ఉంది సెంటర్లో అధికారం ఉంది దేవాలయానికి చెందిన కోనేరు ఆక్రమణల తొలగించమని హైకోర్టు ఆదేశాలు ఇస్తే ఆదేశాలు పట్టించుకోవడం లేదంటే బిజెపి తెలుగుదేశం పార్టీతో ఏ విధంగా ములక్కాత్ అయ్యారో అర్థమవుతుంది ఆలోచించవలసిన అవసరం ఉంది తెలుగుదేశం పార్టీ బిజెపి నాయకులు హిందువులు మనోభావాలతో ఆడుకుంటున్నారు. ఇప్పటికైనా రామలింగేశ్వర స్వామి కోనేరు భూములను ఆక్రమణలు తొలగించి రామలింగేశ్వర దేవస్థానానికి అప్పగించాలని తెలుగుదేశం బిజెపి నాయకులను కోరుతున్నాను. అధికారులు కూడా వెంటనే ఆక్రమణలు తొలగించడానికి చర్యలు తీసుకోవాలి.

# జోన్లను నిర్ధారించి నివేదికను సమర్పించండి



▸▸ విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ పశ్చిమ, మే 4 (మనం న్యూస్)ః** జోన్లను నిర్ధారించి నివేదికను సమర్పించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు. సోమవారం ప్రధాన కార్యాలయంలోని తమ ఛాంబర్ లో స్ట్రీట్ వెండింగ్ కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారస్తులు వ్యాపారం చేసుకునేందుకు గ్రీన్, అంబర్, రెడ్ జోన్ల నిర్ధారణ ఇప్పటికే వీధి వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, ట్రాఫిక్ పోలీస్ వారి సమన్వయంతో తయారుచేసినందున, ఏమన్నా లోపాలున్నా మార్పు చేతుకులు ఉన్న తుది నివేదికను కమిటీ సమక్షంలో చర్చించి తమకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. వీధి వ్యాపారస్తుల సర్వే ఈ వారంలో పూర్తిచేయాలని వీధి వ్యాపారస్తులకు స్వానిధి లోన్ల గురించి కేవలం అవగాహన కల్పించడమే కాకుండా వారికి సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ లేని వీధి వ్యాపారస్తులు వీధిలో వ్యాపారం చేయకూడదని అన్నారు. వీధి వ్యాపారస్తులకు ఎటువంటి సమస్యనైనా కమిటీ సభ్యులు తమ వద్దకు తీసుకురావచ్చు అని, ఎటువంటి సమస్యనైనా పరిష్కరించే దిశగా టౌన్ వెండింగ్ కమిటీ సభ్యులు వివరిస్తారని తెలిపారు. విధి వ్యాపారస్తుల కమిటీ సభ్యులు వీధి వ్యాపారస్తులకు సంబంధించిన ఎటువంటి సమస్యనైనా కమిటీలో చర్చించి కమిటీ తీసుకున్న నిర్ణయాలను విధి వ్యాపారస్తులకు తెలియజేయాలని కమిషనర్ అన్నారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ (యు సి డి) ఎం. విజయలక్ష్మి, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె.అర్జునరావు, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, జోనల్ కమిషనర్లు ప్రభుదాస్, కె. షమ్మీ, డిసిపి చంద్రబోస్, ఎసిపిలు రాంబాబు, మోహన్ బాబు, బ్రాంచ్ మేనేజర్ఎం సుధాకర్, కమిటి సభ్యులు అయిన వీధి వ్యాపారస్తులు ఎల్.వి . మూర్తిరావు చిప్పడ, వడ్లముడి శ్రీనివాస్, నాగ వెంకట బాలకృష్ణ, షేక్ సబీర్, బొమ్మిసేట్టి జగన్మోహన్ రావు, కంకిపాటి రత్నకుమారి, పిల్లి నాగమల్లేశ్వరి తదితర్లు , పాల్గొన్నారు.

# 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ అద్భుత విజయం సాధించింది

▸▸ భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కేంద్ర మంత్రి

**విజయవాడ తూర్పు మే 04 (మనం న్యూస్)ః** దేశ వ్యాప్తంగా బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహిస్తున్నాయి 5 రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ.అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో అధికారం నిలబెట్టుకుందిపశ్చిమ బెంగాల్ లో అద్భుత విజయం సాధించిందిని. బెంగాల్ లో బీజేపీ 2011 కి ముందు ఒక్క శాసన సభ్యుడు కూడా లేరు గతంలో బీజేపీ నేతలపై దాడులు చేశారుఅంచెలంచెలుగా పార్టీ అక్కడ ఎదిగింది2016 లో 3 స్థానాలు, 2021లో 76 స్థానాలు..ఇవాళ సుమారు 200 స్థానాలు సాధించి అధికారం సాధించే దిశగా దూసుకొచ్చిందిఇన్నేళ్లు పాలించిన మమతా బెనర్జీ అరాచకాలు, నిర్ణయాలు దేశ హితానికి వ్యతిరేకంగా చేసిన పనులు ఆమెను ఓడించాయిబంగ్లాదేశ్ చొరబాటు దారుల ఓట్లతో ఇన్నాళ్లు మమతా బెనర్జీ గెలుస్తూ వచ్చిందిబెంగాల్ లో అభివృద్ధి శూన్యంఅభివృద్ధి కోసం ఇచ్చిన నిధులు మమత దుర్వినియోగం చేసిందికేవలం సెంటిమెంటు రెచ్చగొట్టడం ద్వారా.... ముస్లిం మైనార్టీలను సంతృప్తి పరచడం ద్వారా దేశ ప్రయోజనాలు ఏమైనా మమత పట్టించుకోలేదుఎన్నికల్లో బీజేపీ ప్రచారాన్ని అడ్డుకున్నారు పోలింగ్ రోజున దాడులు చేశారుపెద్ద ఎత్తున దౌర్జన్యాలుఇవన్నీ అధిగమించి ఇవాళ అక్కడ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేలా కార్యకర్తలు పనిచేశారుపశ్చిమ బెంగాల్ ప్రజలకు ధన్యవాదాలువిదేశీ శక్తులకు పశ్చిమ బెంగాల్ కేంద్రంగా మారిందిఒక్క స్థానం కూడా లేని రోజుల నుంచి ఇవాళ 200 స్థానాలకు బీజేపీ చేరిందంటే అది అక్కడి ప్రజలు చూపిన విజ్ఞత బెంగాల్ లో బీజేపీ అధికారంలోకి రావడం అనేది బీజేపీ అనేక ఏళ్లుగా చేస్తున్న ప్రయత్నంఇవాళ ఆ కల సాకారం అయ్యిందిశ్యాం ప్రసాద్ ముఖర్జీ సొంత రాష్ట్రంలో బీజేపీ గెలవడం చాలా సంతోషంగా ఉంది అసోంలో మూడింట రెండు వంతుల మెజారిటీ ఉంది పుదుచ్చేరిలో రంగస్వామితో కూటమిలో ఉన్నాంప్రజలు విజ్ఞతతో కూడిన తీర్పు ఇచ్చారు మహిళా బిల్లును వ్యతిరేకించిన శక్తులు మమతా బెనర్జీ, స్టాలిన్ ను ప్రజలు బుద్ధిచెప్పారుఇవాళ వచ్చిన ఫలితాల పట్ల పార్టీ పూర్తి సంతృప్తితో ఉందిబెంగాల్ అభివృద్ధి పట్ల బీజేపీ కట్టుబడి ఉంటుందిని స్పష్టం చేశారు బిజెపి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాసు వర్మ మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల తీర్పు ఏవిదంగా ఉండాలని కోరుకున్నారో ఆవిధంగా ట్రెండ్స్ చూస్తే తెలుస్తుందిని మంత్రి అన్నారు.అస్సాంలో బీజేపీ విజయ దుందుభి మోగిస్తుంది పుదెచ్చేరి లో రెండో సారి సాంప్రదాయాన్ని పఠాపంచెలు చేస్తూ ఏంటి అధికారంలోకి వచ్చింది.వెస్ట్ బెంగాల్ లో ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు ఆటవిక పాలనకి ముగింపుని మతాల మధ్య విద్వేషాలు పెంచి అక్రమ చొరబాటులకి ఓటర్ ఐడి కార్డు లు ఇచ్చి బెంగాల్ పేదలకి మట్టి కొట్టిన ఆటవిక పాలన అంతమొందింది తమిళనాడులో బిజెపి బలపడింది.కేరళ లో ఒక వైపు కమ్యూనిస్ట్, కాంగ్రెస్ తో పోరాడుతు ఎన్డీఏ ఓట్లు ఘననియంగా పెంచుతు సీట్లు గెల్చుకుంది.బీజేపీ సిద్ధాంతలపట్ల ప్రజలకి విశ్వాసం ఉంది ఏ ప్రాంత ప్రజలకి అన్యాయం చేయకుండా సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదంతో అభివృద్ధి చేయటం మోదీ నిదర్శనం డిటెక్ట్, డిలిట్,డిపోర్ట్ నినాదం తో బీజేపీ రాష్ట్రాలని కైవసం చేసుకుంటుంది.అక్రమ చొరబాటులని గుర్తించి వారి వారి దేశాలకి పంపించటం జరుగుతుంది.అనేక రాష్ట్రాలలో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలని నెరవేరుస్తూ వస్తుంది.ఒక్కసారి గెలిచిన అనంతరం రెండో సారి గెలవడం అనేది అసంభవం గా ఉండేవాటిని పఠాపంచెలు చేస్తూ వరుస పాలనకి ఎన్డీఏ కూటమి నాంది పలుకుతుంది.ప్రాంతాలు అభివృద్ధి ప్రజలకి మౌలిక సంపద సృష్టి కారణంగానే మోదీ ని ఆశీర్వదిస్తున్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం ఇంఛార్జి ఉప్పలపాటి శ్రీ నివాస్ రాజు,ఓబిసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపి నివాస్,బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీ రాం, అధికార ప్రతినిధి షేక్ బాజీ, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా తదితరులు పాల్గొన్నారు



# ప్రతిభ ఉన్న బిడ్డలకు ఆకాశమే హద్దు



▸▸ ప్రతిభావంతులకు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వినూత్న పురస్కారం

**తండ్రి వారసత్వం కాదు, ఆశయాలను కూడా కొనసాగిస్తున్న సౌమ్య.**

నందిగామ, మే 4,(మనం న్యూస్)ఃనందిగామ నియోజకవర్గ చరిత్రలో విద్యార్థుల ప్రతిభను గౌరవించే సరికొత్త సంప్రదాయానికి శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శ్రీకారం చుట్టారు. 10వ తరగతి ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన విద్యార్థులను విమానంలో తీసుకెళ్లాలని ఆమె నిర్ణయించడం, చదువుపై ఆమెకున్న మక్కువను మరియు విద్యార్థుల పట్ల ఉన్న ప్రేమాభిమానాలను చాటి చెబుతోంది.

దివంగత నేత తంగిరాల ప్రభాకరరావు ఎప్పుడూ పేద విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరిచేవారు. అదే వారసత్వాన్ని కొనసాగిస్తూ, సౌమ్య విద్యార్థులకు కేవలం పాఠ్యపుస్తకాలే కాదు, ప్రపంచాన్ని చూసే గొప్ప అవకాశాలను కూడా కల్పిస్తున్నారు. 'ప్రతిభ ఉన్న బిడ్డలకు ఆకాశమే హద్దు' అని చాటి చెప్పడమే ఈ విమాన ప్రయాణం వెనుక ఉన్న అసలు ఉద్దేశం.విమాన ప్రయాణం అనేది చాలా మంది విద్యార్థులకు ఒక కల. ఆ కలను నెరవేర్చడం ద్వారా వారు భవిష్యత్తులో ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత పదవులను అధిరోహించేలా వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం. తమ పిల్లలు సాధించిన విజయం వల్ల వారితో పాటు తల్లిదండ్రులు కూడా ఈ గౌరవాన్ని పొందడం నియోజకవర్గ ప్రజలందరికీ గర్వకారణం.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఈ వినూత్న ఆలోచన నందిగామ నియోజకవర్గంలోని విద్యార్థుల్లో మరింత స్ఫూర్తి నింపుతుంది అనడంలో సందేహం లేదు ఈ విద్యార్థుల విమాన ప్రయాణం, రేపు వందలాది మంది విద్యార్థులు మరింత కష్టపడి చదవడానికి స్ఫూర్తినిస్తుంది. విజ్ఞానంతో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, నందిగామ కీర్తిని దశదిశలా చాటాలని ఆశిద్దాం.

# బెంగాల్ గెలుపుతో భారతదేశం సేఫ్



**ఉయ్యూరు మే 4 (మనం న్యూస్ః** దేశ సరిహద్దు ప్రాంతమైన పశ్చిమ బెంగాల్, అస్సాం వంటి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు దేశానికి రక్షణ కల్పిస్తుందని ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ దివి చిన్మయ అన్నారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల అనంతరం స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ బంగ్లాదేశ్ సరిహద్దు రాష్ట్రమైన పశ్చిమ బెంగాల్లో బంగ్లాదేశ్ చొరబాటుదారుల వల్ల దేశ అంతర్గత రక్షణకు భంగం వాటిల్లేదని, అక్కడి పాలకులు ఓట్ల రాజకీయాల కోసం సరిహద్దు రక్షణను తాకట్టు పెట్టారని ఆరోపించారు గతంలో ఉన్న కాంగ్రెస్ వామపక్షాలు తృణమూల్ కాంగ్రెస్ పార్టీలు దేశ సరిహద్దులు తెరిచి వారిని దేశంలో ఆహ్వానించి రేషన్ కార్డులు ఆధార్ కార్డులు ఓటర్ గుర్తింపు కార్డులు అందించి ఓట్ల రాజకీయం చేసాయని ఆరోపించారు. బిజేపి గెలుపుతో అవి అరికట్ట బడతాయని తెలిపారు. మూడు రాష్ట్రాలలో పార్టీ గెలుపు శుభ సూచకమని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు కొండపల్లి రాజు, యజ్ఞ గురు పసాద్, శీను తదితరులు పాల్గొన్నారు.

# సీపీ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**విజయవాడ సెంట్రల్ మే 04 (మనం న్యూస్ )ః** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 13.00 గంటల వరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాలు మేరకు డీసీపీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, కార్యక్రమాన్ని నిర్వహించారు.బాధితుల నుండి మొత్తం 73 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుల వివరాలు భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు - 30 భార్యాభర్తలు, కుటుంబ కలహాలు - 07 వివిధ మోసాలు - 08 మహిళా సంబంధిత నేరాలు - 09 దొంగతనాలు - 06 ఇతర వివిధ సమస్యలు - 13 ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# మోడీ సూపరిపాలనే బీజేపీ విజయ రహస్యం



- ఆంధ్రరాష్ట్రంలో కూటమి పాలనను గ్రహించిన దేశ ప్రజలు
- ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షులు గద్దె అనురాధ

విజయవాడ తూర్పు మే 04 (మనం న్యూస్ )ః భారతదేశానికి రక్షణతో కూడిన సూపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీ నాయకత్వం రోజుకు రోజుకు బలపడుతుందని, ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను గ్రహించిన దేశ ప్రజలు ఆయా రాష్ట్రాల్లో ఎన్డీఏ పక్షంలోని ప్రభుత్వాలను గెలిపించుకున్నారని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పేర్కొన్నారు. సోమవారం పటమట ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పలు రాష్ట్రాలలో ఎన్డీఏ గెలుపును ఆస్వాదిస్తూ జరిగిన విజయోత్సవలో గద్దె అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఎన్డీఏ కూటమి విజయ దుందుబి మోగించిందని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ఎన్డీఏ పార్టీలు అస్సాం, పుధిచ్చేరి వంటి రాష్ట్రాల్లో వారి ప్రభుత్వాలు నిలబెట్టుకుంటూ పాటు పశ్చిమ బెంగాల్లో సైతం ఘనమైన విజయం సాధించారని తెలిపారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రజలు మోడీ పాలనలో తమకు రక్షణ ఉంటుందని భావించారని దానికి నిదర్శనమే ఈ ఫలితాలు అని గద్దె అనురాధ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనను ఆశిస్తూ కూటమి ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని తెలిపారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని, రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు పాలనను ప్రజలు స్పష్టంగా గుర్తిస్తున్నారని అన్నారు. మోదీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కూటమి విజయంతో ప్రజలకు శ్రేయస్సు, స్థిరత్వం లభిస్తాయని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పోతాంశెట్టి నాగేశ్వరరావు, రావి సౌజన్య, ముమ్మనేని ప్రసాద్, నందిగం కిషోర్, యలమంచిలి దేవేంద్ర, మాతంగి ప్రకాష్, మల్లెల రామకృష్ణ, కర్ణా రమేష్, వీర్ల సూరిబాబు తదితరులు ఉన్నారు.

# యోగా డే నిర్వహణ పై మంత్రి సత్య కుమార్ యాదవ్ సమీక్ష



- త్వరలో మరోమారు భేటీ

విజయవాడ తూర్పు మే 04 ( మనం న్యూస్ ) ః జూన్ 21వ తేదీన ' అంతర్జాతీయ యోగా డే' పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబోతున్నారు. ఈ విషయమై తొలి సన్నాహక సమావేశం రాష వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధ్యక్షతన సోమవారం విజయవాడలోని ఆయుష్ ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యోగాసనాల ప్రాధాన్యంపట్ల ప్రజల్లో మరింత అవగాహన పెంచాలని, ఇందుకు సంబంధించిన కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉద్యోగులు, యోగా, రోటరీ, లయన్స్ క్లబ్, ఇతర సమాజ సేవా సంస్థల వారిని భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న యోగా ట్రైనర్లతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించి కార్యక్రమాల నిర్వహణపై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. గతేడాది నిర్వహించిన కార్యక్రమాలకు కొనసాగింపుగా తదుపరి చర్యలు ఉండాలని పేర్కొన్నారు. అమరావతి పరిధిలో రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. దీనికి అనుగుణంగా జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల నేతృత్వంలో యోగా డే కార్యక్రమాలు ఉండాలన్నారు. వేసవి సెలవుల అనంతరం జూన్ రెండో వారం నుంచి విద్యా సంస్థలు పునః ప్రారంభమవుతాయని తెలిపారు. వీరిలో యోగాసనాలపట్ల అవగాహన పెంచడం వల్ల విస్తృత ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. ఈ చర్యలు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధనకు కూడా దోహదా చేస్తాయన్నారు గత ఏడాది యోగా డే కార్యక్రమాల ప్రభావంపై ఆరా మండల స్థాయి నుంచి యోగాసన కార్యక్రమాలు జరపాలని మంత్రి సత్య కుమార్ పేర్కొన్నారు . గత ఏడాది అంతర్జాతీయ యోగా డే సందర్భంగా భారీ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమాలు, వాటి ప్రభావం గురించి మంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. దీనిపై నివేదిక కూడా సిద్ధం చేయాలని ఆయుష్ ఇంచార్జ్ కమిషనర్ రోణంకి గోపాలకృష్ణను ఆదేశించారు. ప్రకృతి రంగ నిపుణులు, యోగా అండ్ నేచురోపతి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు సమావేశంలో మాట్లాడుతూ, యోగాసనాలు, అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని తెచ్చేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై పలు ముఖ్యమైన సూచనలు చేశారు. యోగా డే కార్యక్రమాల నిర్వహణపై మంత్రి సత్య కుమార్ యాదవ్ త్వరలోనే మరో మారు అధికారులతో సమావేశం కానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కూడా యోగా డే నిర్వహణపై మంత్రి చర్చించనున్నారు.

# ఆక్స్‌ఫర్డ్ గడ్డపై లీలా రాణికి అంతర్జాతీయ అవార్డు




అమరావతిహైదరాబాద్, మే 4,మనం న్యూస్ : లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళలీలా రాణి అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవాన్ని దక్కించుకున్నారు. ఆరోగ్య రంగంలో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణా మహిళల ఆరోగ్య పరిరక్షణలో ఆమె చేసిన విశేష కృషికి గుర్తింపుగా ప్రఖ్యాత 'ఎల్ఓఎస్డీ ఎక్సలెన్స్ అవార్డ్ వరించింది. బ్రిటన్లోని ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ వేదికగా జరిగిన కార్యక్రమంలో లీలారాణికి 'ఉమెన్ లీడర్ ఇన్ ప్రివెంటివ్ హెల్త్కేర్' అవార్డును అందుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 47 మంది గ్లోబల్ లీడర్లను ఈ పురస్కారానికి ఎంపిక చేయగా, హెల్త్ కేటగిరీలో లీలా రాణికి ఈ అరుదైన గౌరవం లభించింది. విశాఖపట్నం, హైదరాబాదులో లీ ఫార్మా డైరెక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తూనే, సామాజిక బాధ్యతగా ఆమె అనేక సేవా కార్యక్రమాలను చేపట్టారు.ఆంధ్ర ప్రదేశ్ లోని విశాఖ జిల్లాలో, తెలంగాణాలోని హైదరాబద్ పరిసర ప్రాంతాల్లో ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వేలమందికి చేరువయ్యేలా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు. మహిళా సాధికారతను ప్రోత్సహిస్తూ, మహిళల ఆరోగ్యం, గర్భిణులు, బాలింతలు, పేద మహిళల కోసం ప్రత్యేకంగా 'పోషకాహార కిట్ల' పంపిణీ చేశారు. మహిళలలో ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స కంటే, రాకముందే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై ఆమె చేసిన పోరాటం ఈ అవార్డుకు ప్రధాన కారణమైంది. ఆక్స్ఫర్డ్ వంటి ప్రతిష్టాత్మక వేదికపై లీలా రాణి అవార్డు అందుకోవడంపై లీ ఫార్మా ప్రతినిధులు, విశాఖ వైద్యులు, అభినందనలు తెలిపారు. ఈ పురస్కారం లీలారాణి అంకితభావానికి నిదర్శనమని, ఇది మరింత మంది మహిళా పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తినిస్తుందని కొనియాడారు.







# ఎండకు ఎండిపోతున్నారు... గాలికి అల్లాడుతున్నారు

విజయవాడ,మే 4,(మనం న్యూస్)ః విజయవాడ పాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగుల బంధువుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. రోజుకు 300 మంది ్క 30 కాన్పులు జరుగుతున్న ఈ ఆసుపత్రిలో వేచి ఉండేందుకు సరైన వసతులు లేవు. ఎండ సెగలకు తట్టుకోలేక రోగుల సహాయకులు చెట్ల కింద కాలం వెళ్లదీస్తున్నారు. నిర్మాణం పూర్తయిన కొత్త క్యాజువాలిటీ బిల్డింగ్ను వెంటనే ప్రారంభించాలని, కనీసం మధ్యాహ్నం వేళలోనైనా లోపలికి అనుమతించి సేదదీరేలా చూడాలని ప్రజలు వేడుకుంటున్నారు.



# భారీ వర్షానికి తడిసిన ధాన్యం..రైతుల కంటతడి



పెనుగంచిప్రోలు,మే 4,(మనం న్యూస్)ః పెనుగంచిప్రోలులో ఆదివారం సాయంత్రం వీచిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం రైతులను నిలువునా ముంచింది. ఆరబోసిన ధాన్యంపై పట్టాలు కప్పినప్పటికీ, గాలి ధాటికి అవి ఎగిరిపోవడంతో వడ్లు తడిసి ముద్దయ్యాయి. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పండించిన పంట కళ్లముందే నీపాలవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షం తమ నోటికాడి కూడును లాగేసుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీపాలవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షం తమ నోటికాడి కూడును లాగేసుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం సాయంత్రం వీచిన భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం రైతులను నిలువునా ముంచింది. ఆరబోసిన ధాన్యంపై పట్టాలు కప్పినప్పటికీ, గాలి ధాటికి అవి ఎగిరిపోవడంతో వడ్లు తడిసి ముద్దయ్యాయి. లక్షల రూపాయల పెట్టుబడి పెట్టి పండించిన పంట కళ్లముందే నీపాలవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. అకాల వర్షం తమ నోటికాడి కూడును లాగేసుకుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలి

- **ఆర్డీవో పోసిబాబు**

నందిగామ,మే 4,(మనం న్యూస్)ః నందిగామ ఆర్డీవో కార్యాలయ ఆవరణలో సోమవారం ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు. ప్రతి సోమవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సందర్భంగా ప్రజలకు ఆయుర్వేద సేవలు అందిస్తున్నామని అధికారులు తెలిపారు. ఈ శిబిరంలో ఆయుర్వేద వైద్యులు ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ప్రజలు ఉచిత మందులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో అన్నారు.



# యువకుడిపై ఐదుగురి దాడి



చందర్లపాడు,మే 4,(మనం న్యూస్)ః చందర్లపాడు మండలం కోనాయపాలెం గ్రామానికి చెందిన ఐదుగురు నందిగామకు చెందిన యువకుడు సంపత్‌పై విచక్షణ రహితంగా కర్రలతో దాడి చేశారు. పాత కక్షల వల్లే ఈ దాడికి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన సంపత్ నందిగామ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి

- **సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలి**
- **కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌కు 98 అర్జీలు**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



విజయవాడ రూరల్, మే,4,(మనం న్యూస్)ః రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం ద్వారా వచ్చే ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిసారించాలని, ప్రతి సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ లక్ష్మీశ.. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 98 అర్జీలు రాగా.. వీటిలో పురపాలక, పట్టణాభివృద్ధి శాఖకు సంబంధించి 29 అర్జీలు, రెవెన్యూకు సంబంధించి 21 అర్జీలు, పోలీసు శాఖకు 12, పంచాయతీరాజ్‌కు 9 అర్జీలు వచ్చాయి. డీఆర్డీఏకు 8, పౌర సరఫరాలు, ఏపీఎస్ ఆర్టీసీలకు మూడు చొప్పున, విద్య, విద్యుత్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, గ్రామీణ నీటి సరఫరా, రవాణా, బీసీ సంక్షేమం, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ, కార్మిక, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్, ఆర్ అండ్ బీ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లాస్థాయి అధికారులు నిర్దేశ గడువులోగా అర్జీల పరిష్కారానికి కృషిచేయాలని ఆదేశించారు. అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని, అర్జీదారులకు సకాలంలో సమాచారం అందిస్తూ పారదర్శకత పాటించాలని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై తిరుమల తరహా
# మార్పులకు శ్రీకారం చుట్టాం



- **ఎమ్మెల్యే సుజనా**

విజయవాడ, ఇంద్రకీలాద్రి,మే4,(మనం న్యూస్)ః విజయవాడ ఇంద్రకీలాద్రిపై తిరుమల తరహా మార్పులకు శ్రీకారం చుట్టామని పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదివారం ట్వీట్ చేశారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ మహా మండపంలోని ప్రతి అంతస్తులో స్టీల్ గ్రిల్స్, ఎస్ఈడీ స్క్రీన్లు, ఫ్యాన్లతో కూడిన కంపార్ట్‌మెంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మాస్టర్ ప్లాన్ పనులు వేగంగా అమలు చేస్తూ, దుర్గమ్మను దర్శించుకునే భక్తులకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు.

# స్టార్టప్లకు ప్రోత్సాహం.. ఆవిష్కరణలకు వేదిక



- **ఇగ్నైట్ సెల్లో ఆర్టీఐహెచ్ స్టార్టప్ ప్రదర్శన**
- **యువ ఆవిష్కర్తలకు కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు**

(విజయవాడ,మనం బ్యూరో )ః రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ (ఆర్టీఐహెచ్) ద్వారా యువ ఆవిష్కర్తలను ప్రోత్సహిస్తూ స్టార్టప్‌లను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు చేయూతనందిస్తున్నామని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో ఇగ్నైట్ సెల్లో సోమవారం ఆర్టీఐహెచ్ ఆధ్వర్యంలో స్టార్టప్ ఉత్పత్తుల ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శనను కలెక్టర్ లక్ష్మీశ సందర్శించి, స్టార్టప్‌లు రూపొందించిన వినూత్న ఉత్పత్తులను పరిశీలించారు. క్యామార్టెస్, సాయిల్ స్మార్ట్, అయోధ్య ఆర్గానిక్ ఫార్మ్స్, హ్యాండ్‌మేడ్ గ్యాలరీ, కైవల్య జూట్ క్రియేషన్స్ వంటి స్టార్టప్‌లు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. ఈ ప్రదర్శన ద్వారా ప్రాంతీయ స్థాయిలో ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందిస్తూ, స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో ఆర్టీఐహెచ్ చేస్తున్న కృషి వెల్లడైంది. యువ పారిశ్రామికవేత్తలు తీసుకొస్తున్న ఆవిష్కరణలను అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు స్టార్టప్‌ల అభివృద్ధికి దోహదపడతాయని కలెక్టర్ లక్ష్మీశ ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలకు అనుగుణంగా స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఐహెచ్ విజయవాడ సీఈవో జి.కృష్ణన్, ఆర్టీఐహెచ్ ప్రోగ్రామ్ అసోసియేట్ అనిల్ కుమార్ మున్నంగి, ఇమ్మానుయేల్, సురేఖ పాల్గొన్నారు.

# అందరి నోటా ప్రశంసలు..

- **ఎన్టీఆర్ జిల్లా పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్**

నందిగామ, మే 4,(మనం న్యూస్)ః ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం సోమవరంలో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమైన 'మ్యాజిక్ డ్రైన్ల' విధానం సూపర్ హిట్ అయింది. మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతుండటంతో ప్రభుత్వం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తోంది. తాజాగా స్టార్ షట్లర్ పీవీ సింధు ఈ విధానాన్ని ప్రశంసిస్తూ వీడియో విడుదల చేశారు. తక్కువ ఖర్చుతో పరిశుభ్రతను అందించే ఈ డ్రైన్లు అందరినీ ఆకట్టుకుంటున్నాయి.



## వాస్తవికతను ప్రతిబింబించేలా

# ప్రగతి నివేదికలు



▸▸ జిల్లా, నియోజకవర్గాలకు సంబంధించి రూపొందించండి

▸▸ స్వర్ణాంధ్ర 2047 దార్శనికత లక్ష్యాల పురోగతినీ పొందుపరచాలి

▸▸ సీఎం పర్యటన సన్నద్ధతా సమావేశంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ..

(విజయవాడ మనంబ్యూరో): ఈ నెల 9వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఎ.కొండూరు మండలంలో పర్యటించనున్న నేపథ్యంలో జిల్లాతో పాటు నియోజకవర్గ ప్రగతి నివేదికలను పూర్తిస్థాయిలో వాస్తవికతను ప్రతిబింబించేలా రూపొందించాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్లో ప్లానింగ్, రెవెన్యూ, గ్రామీణ నీటి సరఫరా తదితర శాఖల అధికారులతో సన్నద్ధతా సమావేశం నిర్వహించారు. స్పష్టమైన ప్రణాళిక ప్రకారం చేయాల్సిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. స్వర్ణాంధ్ర 2047 దార్శనిక పత్రానికి అనుగుణంగా జిల్లాలో లక్ష్యాల సాధనకు తీసుకున్న చర్యలు, సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రగతి అంచనాలతో సమగ్ర నివేదికలను రూపొందించాలని సూచించారు. 15 శాతం వార్షిక అభివృద్ధి లక్ష్యంగా తీసుకున్న చర్యలు, సత్ఫలితాల గణాంకాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగాలతో పాటు పారిశ్రామిక, సేవా రంగాల్లో వృద్ధి, జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ), తలసరి ఆదాయం (పీసీఐ) వృద్ధి గణాంకాలతో ఇన్ఫో గ్రాఫిక్సు రూపొందించాలని సూచించారు. అదేవిధంగా తిరువూరు నియోజకవర్గానికి సంబంధించి నియోజకవర్గ దార్శనిక ప్రణాళికల లక్ష్యాలు, ప్రగతితో పాటు నియోజకవర్గ అభివృద్ధికి చోదక శక్తులైన జీరో బడ్జెట్ ఆర్గానిక్ ఫార్మింగ్ వంటివాటిపైనా దృష్టిసారించాలని సూచించారు. ఎ.కొండూరుకు కృష్ణా జలాల సరఫరా ప్రాజెక్టుతో పాటు జల్ జీవన్ మిషన్ కార్యక్రమం అమలుతీరును వివరించేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రీసర్వేతోపాటు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ ప్రయోజనాలను వివరించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. సమావేశంలో స్టాటిస్టికల్ అధికారి డీవీఎస్ఆర్ ప్రసాద్, డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి ఆనంద్, ఆర్డబ్ల్యూఎస్, సర్వే, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల సాధికారతకు దిశానిర్దేశం



▸▸ కిశోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్‌కు శ్రీకారం

▸▸ గోడపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

మచిలీపట్నం మే 4,(మనం న్యూస్): కిశోర బాలికలు, బాలుర సాధికారత కోసం వేసవిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.కృష్ణా జిల్లాలో కిశోర బాలికలు ,బాలురు సమగ్ర అభివృద్ధి శక్తివంతీకరణ లక్ష్యంగా కిషోరి వికాసం సమ్మర్ క్యాంపెయిన్ 2026 కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్. డి. కె. బాలాజీ లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో, స్త్రీ శిశు సంక్షేమ శాఖ రూపొందించిన కిషోరి వికాసం గోడపత్రాలను ఆవిష్కరించి, ఈ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కిశోర బాలికల సమగ్ర అభివృద్ధి కోసం ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని సూచించారు.ఈనెల 1 వ తేదీ నుండి జూన్ 11,తేదీ వరకు ప్రత్యేకంగా రూపొందించిన సమ్మర్ క్యాలెండర్ ప్రకారం ఈ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా అమలు చేయబడుతుందన్నారు. ఈ క్యాంపెయిన్ ద్వారా కిశోర బాలికలకు,బాలురకు జీవన నైపుణ్యాలు, స్వీయ అవగాహన, ఆరోగ్య మేళాలు, రక్తహీనత నివారణ, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం , హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన, చట్టాలపై జ్ఞానం తో పాటు (ౖఐఖి, ౖఇఅ, ౢ౧ ఖీఉ), ఆర్థిక నిర్వహణ, శారీరక వ్యాయామం, విద్య కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాలపై సమగ్ర శిక్షణ అందించబడుతుందన్నారు. అదేవిధంగా సైబర్ భద్రత, మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, బాల్య వివాహాల నిరోధం, బాలికల భద్రత వంటి ముఖ్య అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ కార్యక్రమం అమలులో మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, ఆరోగ్య శాఖ, పోలీస్ శాఖ, స్వచ్ఛంద సంస్థలు వివిధ లైన్ డిపార్ట్మెంట్స్ సమన్వయంతో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎం. ఎన్. రాణి ,జిల్లా బాలల సంరక్షణ అధికారి . బి.కిషోర్ , నోడల్ ఆఫీసర్ సుధా రాణి, ఈవో విజయలక్ష్మి చైల్ లైన్ సమన్వయకర్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎ.కొండూరు ప్రత్యేక గ్రీవెన్స్‌కు 192 అర్జీలు

▸▸ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

▸▸ నిర్దేశ గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు



విజయవాడ,మే,4,మనం ప్రతినిధి: ఎ.కొండూరులో సోమవారం నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ.. జిల్లాస్థాయి అధికారులతో కలిసి పాల్గొని స్థానిక ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రత్యేక గ్రీవెన్స్లో మొత్తం 192 అర్జీలు రాగా వీటిలో రెవెన్యూకు సంబంధించి 110 అర్జీలు ఉన్నాయి. అదేవిధంగా ఎంపీడీవోకు 34, డీఆర్డీఏకు 18, స్వర్ణగ్రామం, స్వర్ణ వార్డుకు 8, డీఎస్వోకు 7, పౌర సరఫరాల డీఎంకు 5 అర్జీలు అందాయి. పోలీసు, డీసీహెచ్ఎస్, ఇరిగేషన్, విద్యుత్ శాఖలకు రెండు చొప్పున అర్జీలు రాగా, డ్వామా, వ్యవసాయ శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఇలక్కియ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాలకు అనుగుణంగా ఎ.కొండూరులో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్సుకు వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, పరిష్కరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించడం ద్వారా ప్రజలకు సేవలను మరింత చేరువ చేసేందుకు వీలవుతుందన్నారు. అధికారులు నిర్దేశిత గడువులోగా అర్జీలను పరిష్కరించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని జేసీ ఇలక్కియ సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దేశమంతా డబుల్ ఇంజిన్ సర్కార్

▸▸ బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డా. ఏలూరి రామచంద్రారెడ్డి



మార్కాపురం,మే,4,(మనం న్యూస్.):పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో కమల వికాసం సాధించడం దేశ ప్రజలకు గర్వకారణమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. సోమవారం వెల్లడైన 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో డాక్టర్ ఏలూరి మాట్లాడారు.. దేశవ్యాప్తంగా కాషాయ పతాకం ఎగురడం ప్రధాని నరేంద్ర మోదీ సమర్థవంతమైన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్లో మమతా బెనర్జీ ఆటవిక పాలన ముగిసి అక్కడి ప్రజలకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని అన్నారు. జనసంఘ్ వ్యవస్థాపకుడు శ్యామ ప్రసాద్ ముఖర్జీ ఆశయాలను ప్రధాని నరేంద్ర మోదీ సాకారం చేశారని కొనియాడారు. అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో కూడా బీజేపీ తన అధికారాన్ని నిలబెట్టుకోవడం ఆనందకర విషయమని తెలిపారు. దీంతో దేశమంతా డబుల్ ఇంజిన్ సర్కార్ స్థాపన దిశగా ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు. గతంతో పోల్చితే ఈసారి బీజేపీకి ఓటు శాతం గణనీయంగా పెరిగిందని, ప్రధాని నరేంద్ర మోదీ సమర్థ పరిపాలనతో పాటు పార్టీ నాయకుడు నితిన్ నభీన్ నాయకత్వంలో పార్టీ మరింత బలపడిందని అన్నారు. ఇక తమిళనాడులో విజయం సాధించిన విజయ్ కి కూడా డాక్టర్ ఏలూరి అభినందనలు తెలిపారు.

# కార్యకర్తల సంక్షేమం పార్టీ ధ్యేయం



నందిగామ, మే 4,(మనం న్యూస్): నందిగామ పట్టణం 11వ వార్డు నందు మంగళవారం నాడు తెదేపా నేత కొప్పాకుల శ్రీనివాసరావు గారి కుమారుడు ప్రణీత్ చెన్నైలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై, కాలు శాస్త్ర చికిత్స అనంతరం ఇంటిలో విశ్రాంతి తీసుకొనుచుండగా కూటమి నేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రణీత్ ను వారి స్వగృహంలో కలుసుకుని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

## దుర్గమ్మకు బంగారు గాజుల కానుక :ఎం.పి.డి. కళ్యాణి దంపతులు.



విజయవాడ, ఇంద్రకీలాద్రి,మే 4,(మనం న్యూస్): ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ వారికి హైదరాబాద్కు చెందిన ఎం.పి.డి. కళ్యాణి దంపతులు 24 గ్రాముల బంగారు గాజులను కానుకగా సమర్పించారు. ఆలయ ఛైర్మన్ బొర్రా రాధాకృష్ణ సమక్షంలో ఈ ఆభరణాలను అందజేశారు. దాతలకు అధికారిక రశీదు అందజేసి, అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులు వారికి ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.